| యోహాను సువార్త 4వ అధ్యాయము | | John Chapter 4 |
|---|---|---|
| యోహాను కంటె యేసు ఎక్కువమందిని శిష్యులనుగా చేసికొని వారికి బాప్తిస్మమిచ్చుచున్న సంగతి పరిసయ్యులు వినిరని ప్రభువునకు తెలిసినప్పుడు, | 1 | When therefore the LORD knew how the Pharisees had heard that Jesus made and baptized more disciples than John, |
| ఆయన యూదయ దేశము విడిచి గలిలయ దేశమునకు తిరిగి వెళ్లెను. | 2 | (Though Jesus himself baptized not, but his disciples,) |
| అయినను యేసే బాప్తిస్మమియ్యలేదు గాని ఆయన శిష్యులిచ్చుచుండిరి. | 3 | He left Judaea, and departed again into Galilee. |
| ఆయన సమరయ మార్గమున వెళ్లవలసివచ్చెను గనుక, | 4 | And he must needs go through Samaria. |
| యాకోబు తన కుమారుడైన యోసేపు కిచ్చిన భూమి దగ్గరనున్న సమరయలోని సుఖారను ఒక ఊరికి వచ్చెను. | 5 | Then cometh he to a city of Samaria, which is called Sychar, near to the parcel of ground that Jacob gave to hisson Joseph. |
| అక్కడ యాకోబు బావి యుండెను గనుక యేసు ప్రయాణము వలన అలసియున్న రీతినే ఆ బావి యొద్ద కూర్చుండెను అప్పటికి ఇంచుమించు పండ్రెండు గంటలాయెను. | 6 | Now Jacob's well was there. Jesus therefore, being wearied with his journey, sat thus on the well: and it was about the sixth hour. |
| సమరయ స్త్రీ ఒకతె నీళ్లు చేదుకొనుటకు అక్కడికి రాగా, యేసు - "నాకు దాహమునకిమ్ము" అని ఆమె నడిగెను. | 7 | There cometh a woman of Samaria to draw water: Jesus saith unto her, ***Give me to drink.*** **Gen 24:17** |
| ఆయన శిష్యులు ఆహారము కొనుటకు ఊరిలోనికి వెళ్లియుండిరి. | 8 | (For his disciples were gone away unto the city to buy meat.) |
| ఆ సమరయ స్త్రీ - "యూదుడవైన నీవు సమరయ స్త్రీనైన నన్ను దాహమునకిమ్మని ఏలాగు అడుగుచున్నావు" అని ఆయనతో అనెను. ఏలయనగా, యూదులు సమరయులతో సాంగత్యము చేయరు. | 9 | Then saith the woman of Samaria unto him, How is it that thou, being a Jew, askest drink of me, which am a woman of Samaria? for the Jews have no dealings with the **Samaritans**. 2nd Kings 17:24, |
| అందుకు యేసు - "నీవు దేవుని వరమును, నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్నవాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు, ఆయన నీకు జీవజలమిచ్చును" అని ఉత్తరమిచ్చెను. | 10 | Jesus answered and said unto her, ***If thou knewest the gift of God, and who it is that saith to thee, Give me to drink; thou wouldest have asked of him, and he would have given thee living water.*** **Exod 17:6, Num 20:11, Psa 78:15, John 7:37, 1st Cor 10:4, Rev 22:17** |
| అప్పుడా స్త్రీ - "అయ్యా, ఈ బావి లోతైనది, చేదుకొనుటకు నీ కేమియు లేదే ఆ జీవజలము ఏలాగు నీకు దొరుకును? | 11 | The woman saith unto him, Sir, thou hast nothing to draw with, and the well is deep: from whence then hast thou that living water? |
| తానును తన కుమాళ్లును, పశువులును, ఈ బావి నీళ్లు త్రాగి మాకిచ్చిన మన తండ్రియైన యాకోబు కంటె నీవు గొప్పవాడవా?" అని ఆయనను అడిగెను. | 12 | Art thou greater than our father Jacob, which gave us the well, and drank thereof himself, and his children, and his cattle? |
| అందుకు యేసు - "ఈ నీళ్లు త్రాగు ప్రతివాడును మరల దప్పిగొనును | 13 | **Jesus answered and said unto her, *Whosoever drinketh of this water shall thirst again:*** |
| నేనిచ్చు నీళ్లు త్రాగు వాడెప్పుడును దప్పిగొనడు. నేను వానికిచ్చు నీళ్లు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండును" అని ఆమెతో చెప్పెను. | 14 | ***But whosoever drinketh of the water that I shall give him shall never thirst; but the water that I shall give him shall be in him a well of water springing up into everlasting life.*** |
| ఆ స్త్రీ ఆయనను చూచి - "అయ్యా, నేను దప్పిగొనకుండు ట్లును, చేదుకొనుట కింతదూరము రాకుండునట్లును ఆ నీళ్లు నాకు దయచేయుము" అని అడుగగా, | 15 | The woman saith unto him, Sir, give me this water, that I thirst not, neither come hither to draw. |
| యేసు- "నీవు వెళ్లి నీ పెనిమిటిని పిలుచుకొని ఇక్కడికి రమ్ము" అని ఆమెతో చెప్పెను. | 16 | Jesus saith unto her, ***Go, call thy husband, and come hither.*** |
| ఆ స్త్రీ - "నాకు పెనిమిటి లేదు" అనగా, యేసు ఆమెతో - "నాకు పెనిమిటి లేదని నీవు చెప్పిన మాటసరియే | 17 | The woman answered and said, I have no husband. Jesus said unto her, ***Thou hast well said, I have no husband:*** |
| నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి, ఇప్పుడు ఉన్నవాడు నీ పెనిమిటి కాదు సత్యమే చెప్పితివి" అనెను. | 18 | ***For thou hast had five husbands; and he whom thou now hast is not thy husband: in that saidst thou truly.*** |
| అప్పుడా స్త్రీ - "అయ్యా, నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను. | 19 | The woman saith unto him, Sir, I perceive that thou art a prophet. |
| మా పితరులు ఈ పర్వతమందు ఆరాధించిరి గాని ఆరాధింపవలసిన స్థలము యెరూషలేములో ఉన్నదని మీరు చెప్పుదురు" అని ఆయనతో అనగా, | 20 | Our fathers worshipped in this mountain; and ye say, that in Jerusalem is the place where men ought to worship. |

| | | |
|---|---|---|
| యేసు ఆమెతో - "అమ్మా, ఒక కాలము వచ్చుచున్నది ఆ కాలమందు ఈ పర్వతము మీదనైనను యెరూషలేములోనైనను మీరు తండ్రిని ఆరాధింపరు. నా మాట నమ్ముము | 21 | Jesus saith unto her, ***Woman, believe me, the hour cometh, when ye shall neither in this mountain, nor yet at Jerusalem, worship the Father.*** |
| మీరు మీకు తెలియనిదానిని ఆరాధించువారు, మేము మాకు తెలిసిన దానిని ఆరాధించువారము రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది. | 22 | ***Ye worship ye know not what: we know what we worship: for salvation is of the Jews.*** |
| అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చు చున్నది అదిఇప్పుడునువచ్చేయున్నది తన్ను ఆరాధించు వారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. | 23 | ***But the hour cometh, and now is, when the true worshippers shall worship the Father in spirit and in truth: for the Father seeketh such to worship him.*** |
| దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను" అనెను. | 24 | ***God is a Spirit: and they that worship him must worship him in spirit and in truth.*** |
| ఆ స్త్రీ ఆయనతో - "క్రీస్తనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియజేయును" అని చెప్పగా, | 25 | The woman saith unto him, I know that Messias cometh, which is called Christ: when he is come, he will tell us all things. |
| యేసు - "నీతో మాటలాడుచున్న నేనే ఆయనను" అని ఆమెతో చెప్పెను. | 26 | Jesus saith unto her, ***I that speak unto thee am he.*** |
| ఇంతలో ఆయన శిష్యులు వచ్చి, ఆయన స్త్రీతో మాటలాడుట చూచి ఆశ్చర్యపడిరి గాని - నీ కేమి కావలెననియైనను, ఈమెతో ఎందుకు మాటలాడుచున్నావనియైనను ఎవడును అడుగలేదు. | 27 | And upon this came his disciples, and marvelled that he talked with the woman: yet no man said, What seekest thou? or, Why talkest thou with her? |
| ఆ స్త్రీ తన కుండ విడిచిపెట్టి ఊరిలోనికి వెళ్లి- ఆ ఊరి వారితో | 28 | The woman then left her\aterpot,and went her way into the city, and saith to the men, |
| "మీరు వచ్చి, నేను చేసిన వన్నియు నాతోచెప్పిన మనుష్యుని చూడుడి ఈయన క్రీస్తు కాడా?" అని చెప్పగా, | 29 | Come, see a man, which told me all things that ever I did: is not this the Christ? |
| వారు ఊరిలోనుండి బయలుదేరి ఆయన యొద్దకు వచ్చుచుండిరి. | 30 | Then they went out of the city, and came unto him. |
| ఆలోగా శిష్యులు - "బోధకుడా, భోజనము చేయుము" అని ఆయనను వేడుకొనిరి. | 31 | In the mean while his disciples prayed him, saying, Master, eat. |
| అందుకాయన - "భుజించుటకు మీకు తెలియని ఆహారము నాకు ఉన్నది" అని వారితో చెప్పగా, | 32 | But he said unto them, ***I have meat to eat that ye know not of.*** |
| శిష్యులు - ఆయన భుజించుటకు ఎవడైన నేమైనను తెచ్చెనేమో అని యొకనితో ఒకడు చెప్పుకొనిరి. | 33 | Therefore said the disciples one to another, Hath any man brought him ought to eat? |
| యేసు వారిని చూచి - "నన్ను పంపినవాని చిత్తము నెర వేర్చుటయు, ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమై యున్నది. | 34 | Jesus saith unto them, ***My meat is to do the will of him that sent me, and to finish his work*** Psa 40:8, Matt 3:15, 5:17, John 8:29, Heb 10:7, 10:9 |
| ఇంక నాలుగు నెలలైన తరువాత కోతకాలము వచ్చునని మీరు చెప్పుదురు గదా? ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవని మీతో చెప్పుచున్నాను. | 35 | ***Say not ye, There are yet four months, and then cometh harvest? behold, I say unto you, Lift up your eyes, and look on the fields; for they are white already to harvest.*** **Matt 9:37, Luke 10:2** |
| విత్తువాడును కోయువాడును కూడా సంతోషించునట్లు, కోయువాడు జీతము పుచ్చుకొని నిత్యజీవార్థమైన ఫలము సమకూర్చుకొనుచున్నాడు. | 36 | ***And he that reapeth receiveth wages, and gathereth fruit unto life eternal: that both he that soweth and he that reapeth may rejoice together.*** |
| విత్తువాడొకడు కోయువాడొకడను మాట ఈ విషయ ములో సత్యమే. | 37 | ***And herein is that saying true, One soweth, and another reapeth.*** |
| మీరు దేనిని గూర్చి కష్టపడలేదో దానిని కోయుటకు మిమ్మును పంపితిని ఇతరులు కష్టపడిరి మీరు వారి కష్టఫలములో ప్రవేశించుచున్నారు" అని చెప్పెను. | 38 | ***I sent you to reap that whereon ye bestowed no labour: other men laboured, and ye are entered into their labours.*** |
| "నేను చేసినవన్నియు నాతో చెప్పెను" అని సాక్ష్యమిచ్చిన స్త్రీ యొక్క మాటనుబట్టి ఆ | 39 | And many of the Samaritans of that city believed on him for the saying of the woman, which testified, He told me |

| | | |
|---|---|---|
| ఊరిలోని సమరయులలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి. | | all that ever I did. |
| ఆ సమరయులు ఆయనయొద్దకు వచ్చి తమయొద్ద ఉండుమని ఆయనను వేడుకొనిరి గనుక ఆయన అక్కడ రెండు దినములుండెను. | 40 | So when the Samaritans were come unto him, they besought him that he would tarry with them: and he abode there two days. |
| ఆయన మాటలు వినినందున ఇంకను అనేకులు నమ్మి | 41 | And many more believed because of his own word; |
| ఆ స్త్రీని చూచి. - "ఇక మీదట నీవు చెప్పిన మాటనుబట్టి కాక, మామట్టుకు మేము విని, ఈయన నిజముగా లోకరక్షకుడని తెలిసికొని నమ్ముచున్నాము" అనిరి. | 42 | And said unto the woman,Now we believe, not because of thy saying: for we have heard him ourselves, and know that this is indeed the Christ, the Saviour of the world. |
| ఆ రెండు దినములైన తరువాత ఆయన అక్కడ నుండి బయలుదేరి గలిలయకు వెళ్లెను. | 43 | Now after two days he departed thence, and went into **Galilee**. Matt 4:12, Mark 1:14, Luke 4:14 |
| ఎందుకనగా "ప్రవక్త స్వదేశములో ఘనత పొందడు" అని యేసు సాక్ష్యమిచ్చెను. | 44 | For Jesus himself testified, that a **prophet** hath no honour in his own country. Matt 13:57, Luke 4:24. |
| గలిలయులు కూడా ఆ పండుగకు వెళ్లువారు గనుక యెరూషలేములో పండుగ సమయమున ఆయన చేసిన కార్యములన్నియు వారు చూచినందున ఆయన గలిలయకు వచ్చినప్పుడు వారు ఆయనను చేర్చుకొనిరి. | 45 | Then when he was come into Galilee, the Galilaeans received him, having seen all the things that he did at Jerusalem at the feast: for they also went unto the feast. |
| తాను నీళ్లు ద్రాక్షారసముగా చేసిన గలిలయలోని కానాకు ఆయన తిరిగి వచ్చెను. అప్పుడు కపెర్నహూములో ఒక ప్రధాని కుమారుడు రోగియై యుండెను. | 46 | So Jesus came again into Cana of Galilee, where he made the water wine. And there was a certain nobleman, whose son was sick at Capernaum. |
| యేసు యూదయ నుండి గలిలయకు వచ్చెనని అతడు విని ఆయన యొద్దకు వెళ్లి, తన కుమారుడు చావ సిద్ధమైయుండెను గనుక ఆయన వచ్చి అతనిని స్వస్థపరచవలెనని వేడుకొనెను. | 47 | When he heard that Jesus was come out of Judaea into Galilee, he went unto him, and besought him that he would come down, and heal his son: for he was at the point of death. |
| యేసు "సూచకక్రియలనుమహాత్కార్యములను చూడకుంటే మీరెంత మాత్రము నమ్మరు" అని అతనితో చెప్పెను. | 48 | Then said Jesus unto him, ***Except ye see signs and wonders, ye will not believe.*** |
| అందుకా ప్రధాని - "ప్రభువా, నా కుమారుడు చావకమునుపే రమ్ము" అని ఆయనను వేడుకొనెను. | 49 | The nobleman saith unto him, Sir, come down ere my child die. |
| యేసు - "నీవు వెళ్లుము, నీ కుమారుడు బ్రదికి యున్నాడు" అని అతనితో చెప్పగా, ఆ మనుష్యుడు యేసు తనతో చెప్పిన మాట నమ్మి వెళ్లిపోయెను. | 50 | Jesus saith unto him, ***Go thy way; thy son liveth.*** And the man believed the word that Jesus had spoken unto him, and he went his way. |
| అతడింక వెళ్లుచుండగా అతని దాసులు అతనికి ఎదురుగావచ్చి, అతని కుమారుడు బ్రదికి యున్నాడని తెలియజెప్పిరి. | 51 | And as he was now going down, his servants met him, and told him, saying, Thy son liveth. |
| "ఏ గంటకు వాడు బాగుపడసాగెను" అని వారిని అడిగి నప్పుడు, వారు - "నిన్న ఒంటి గంటకు జ్వరము వానిని విడిచెను" అని అతనితో చెప్పిరి. | 52 | Then enquired he of them the hour when he began to amend. And they said unto him, Yesterday at the seventh hour the fever left him. |
| "నీ కుమారుడు బ్రదికియున్నాడు" అని యేసు తనతో చెప్పిన గంట అదే అని తండ్రి తెలిసికొనెను గనుక అతడును, అతని యింటి వారందరును నమ్మిరి. ఇది యేసు యూదయ | 53 | So the father knew that it was at the same hour, in the which Jesus said unto him, Thy son liveth: and himself believed, and his whole house. |
| నుండి గలిలయకు వచ్చి చేసిన రెండవ సూచకక్రియ. | 54 | This is again the second miracle that Jesus did, when he was come out of Judaea into Galilee. |